## పేదల పక్షపాతి భంగి రామప్ప 18వ వర్ధంతి



భంగి రామప్ప చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, జులై 28 ప్రభాతవార్త

పేదల పక్షపాతి భంగి రామప్ప అని సిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం భంగి రామప్ప 18వ వర్ధంతిని స్థానిక చల్లాకాంప్లెక్స్ లో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వాతంత్ర్య ఉద యమంలోభాగంగా కళ్యాణదుర్గంలో తన అన్న భంగి ఎర్రిస్వామి ఇంట్లో ఉద్యమంలో హిందీ నరప్ప, కంబదూరు ఐ ఓబయ్య, తరిగోపుల ఎర్రప్ప సై నారాయణ లాంటి ఎంతో మందితో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. అటు తర్వాత కళ్యాణదుర్గం పంచాయితీ ప్రెసిడెంట్‌గా ఎల్ఎం బ్యాంకు చైర్మన్‌గా, బిసి సంఘ జిల్లా అధ్యక్షులుగా, రాష్ట్ర వినియోగదారులసంఘాల సమాఖ్య సిపిసిఓ ఉపాధ్యక్షులుగా విశేషమైన సేవలు అందించిన రామప్ప, అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, మంత్రులు, పివి చౌదరి, లక్ష్మీదేవి, దివాకర్‌రెడ్డి, రఘువీరారెడ్డిలతో కలిసి జిల్లా అభివృద్ధికి బాటలు వేశారు. జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య గౌరవాధ్యక్షులుచల్లా రాజశేఖర్ చౌదరి, రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవ అవార్డు గ్రహీత చల్లా కిషోర్ చౌదరి, జెర్నలిస్టు లింగప్రసాద్, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కరణం మల్లికార్జున బాబు, ఓబుళరాజు, సిపిఐ కార్యదర్శి కామ్రేడ్ గోపాల్, ముప్పూరి దేవరాజు, రోజ్లీ రాజేష్, ప్రదీప్, మాల ఎర్రిస్వామి, రుషి కాలేజీ ప్రిన్సిపాల్ అరుణ, సెలినచౌదరి, లాయర్ పరిపూర్ణ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## బద్యేనాయక్ ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న బద్యే నాయక్

శెట్టూరు, జులై 28 ప్రభాతవార్త

శెట్టూరు మండలంలోని బేకరి రాజు గత కొద్దిరోజుల నుంచి గుండెకు సంబంధించిన వ్యాధి, అతిగా షుగర్ వ్యాధి సోకడం వల్ల అతని ఒక కాలును తీసివేయడం జరిగింది. వైద్యులు కుటుంబ పెద్దదిక్కు అయినటువంటి బేకరి రాజుకు ఇలా జరగడంతో కుటుంబ పోషణ చాలా ఇబ్బందులకు గురవుతుందని తెలుసుకుని వారికి ఒక నెల సరిపడా నిత్యావసర సరుకులు, వాళ్లకి ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలను ప్రభుత్వ ఉపాధ్యాయులు బదే య్యనాయక్ అందించారు. బంధువులు కూడా చూడని ఈ రోజుల్లో ఎవరికి ఎటువంటి సంబందం లేని ఉపాధ్యాయుడు తమ సమస్యను తెలుసుకుని తమ ఇంటికి వచ్చి ఇంత సహాయం చేసిన ఆ ప్రభుత్వ ఉపాధ్యాయుని వారి కుటుంబ సభ్యులు అందరూ జీవితాంతం వారికి వారి కుటుంబానికి రుణపడి ఉంటామని తెలిపారు.

## ముగిసిన జగనన్న సురక్ష కార్యక్రమం



లబ్ధిదారులకు సర్టిఫికేట్‌లను అందిస్తున్న ఎంపిపి, కార్యక్రమంకు హాజరైన ప్రజలు

బ్రహ్మసముద్రం జూలై 28 ప్రభాతవార్త

జగనన్న సురక్షద్వారా అర్హులకు ఉచితంగా 11 రకాల సర్టిఫికేట్‌లు ప్రజలకు అందించిన ఘనత జగన్‌కే దక్కుతుందని ఎంపిపి కంభం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు, మండలంలోని చెలిమేపల్లి గ్రామ పంచాయితీలో జగన్న సురక్ష కార్యక్రమం సర్పంచ్ రంగప్ప అధ్యక్షతన నిర్వహించిన సురక్ష కార్యక్రలో పాల్గొన్న ఎంపిపి మాట్లాడుతూ ప్రజలకు అవసరాలకు అనుగుణంగా ప్రజలకు మరింత దగ్గరగా వుండాలన్న లక్ష్యంలో 14 సచివాలయల్లో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 5868 సర్టిఫికేట్‌లు పంపిణిచేశామన్నారు. అనంతరం కన్వీనర్ బసవ రాజు మాట్లాడుతూ బీటి ప్రాజుక్టుకు సాగునీరు అందించే కార్యక్రమంలో భాగంగా కాలువకు భూములు కోల్పోయిన రైతులకు చెప్పిన సమయానికి పరిహారం అందించిన మన సీయం జగన్‌కు మనం రుణపడివుండాలన్నారు. అనంతరం ఎంపిడీఓ దాసానాయక్ మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన 11 రకాల సేవలు రాష్ట్ర ప్రభుత్వం అ oదించినసేవలు ప్రతిఒక్కరూ సద్వినిమోగం చేసుకొన్నారని అన్నారు. తహశీల్దార్ బాలకిషన్ మాట్లాడుతూ వెవెన్యూ శాఖకు సంబందించిన ప్రతి సర్టిఫికేట్‌లకు ప్రజలు సద్వినియోగం చేసుకొన్నందుకు దన్యవాదాలు తెఇపారుఈ కార్యక్రమంలో ఏఓ నందకిషోర్, ఎంపిటీసి భూషప్ప, పాలవెంకటాపురం చంద్రశేకర్‌రెడ్డి. మంజునాథ, శేఖర్, అంజినేయులు, శరణప్ప . తదితరులు కార్యకర్తలు,సచివాలయ ఉద్యోగులు, వారెంటీర్లు పాల్గోన్నారు

## మైదుగోళంలో జగనన్న సురక్ష కార్యక్రమం



లబ్ధిదారులకు ధృవీకరణపత్రాలను అందచేస్తున్న దృశ్యం

లేపాక్షి, జూలై 28 ప్రభాతవార్త

ప్రజల వద్దకే ప్రభుత్వ సేవలు తీసుకెళ్లడమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్యఉద్దేశ్యమని, ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైసిపి నాయకులు పేర్కొన్నారు. లేపాక్షి మండలంలోని మైదుగోళంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 11 రకాల సేవలకు సంబంధించిన ధృవీకరణపత్రాలను లబ్దిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ నారాయణస్వామి, తహశీల్దార్ బాబు, ఎంపిడిఓ నరసింహనాయుడు, స్థానిక వైసిపి నాయకులు రామాంజి, మాజీ ఎంపిటిసి మహమ్మద్, జాబీర్, ఈడిగ మంజునాథ్, గ్రామ సచివాలయం సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, గృహసారథులు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెట్లను నాటిన సర్పంచు



మొక్కలు నాటుతున్న దృశ్యం

గుడిబండ, జులై 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని మద్దనకుంట గ్రామంలోని ఆరోగ్య ఉపకేంద్రంలో ముత్తుకూరు సర్పంచు జగదాంబ కిష్టప్ప దంపతులు చెట్లను నాటి నీరు పోశారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ.. విరివిగా చెట్లను పెంచి భవిష్యత్తు తరాలకు అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎ ల్‌హెచ్‌పి హారిక, ఎఎన్ఎం ఓబులమ్మ, ఆశావర్కర్ చంద్రకళ పాల్గొన్నారు.

## ఉచిత మందుల పంపిణీ

బెలుగుప్ప, జులై 28 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలోని తాండా బెలుగుప్ప గ్రామాలకు శుక్రవారం వెటర్నరీ డాక్టర్ రమేష్ ఉచితంగా గొర్రెల కాపర్లకు, మేకల కాపర్లకు మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.రమేష్ మాట్లాడుతూ.. ఒక నెలలో పుట్టిన పిల్లలు ఈదురు గాలులకు చనిపోతాయని, మట్టి తినడం వల్ల, విరోచనాలు కూడా అవుతాయని, తగిన జాగ్రత్తలు తీసుకుని ఈ మందులను గొర్రెలపిల్లలకు తాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్రెల కాపర్ల యజమానులు, మేకల కాపర్ల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఎగువ కాలువకు నీటి విడుదల



జలాశయం నుంచి నీటి విడుదల దృశ్యం

బొమ్మనహాళ్, జులై 28 ప్రభాతవార్త

మండలంలోని రైతులు తాగు, సాగునీటి కోసం ఎదురు చూస్తున్న రైతులకు శుక్రవారం తుంగభద్రజలాశయం నుంచి నీటిని విడుదలచేసినట్లు ఎస్ఈ శ్రీకాత్‌రెడ్డి తెలిపారు. వారు చరవాని ద్వారా మాట్లాడుతూ.. జలాశయం నుంచి అనంతపురంకు తాగు,సాగునీటిని శుక్రవారం ఉదయం 10గంటలకు వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి 101 కొబ్బరి కాయలు కొట్టి నీటిని విడుదలచేశామని తెలిపారు. జలాశయంలో శుక్రవారం నాటికి 56 టీఎంసీలు నీరు ఉన్నట్లు ఇన్‌ఫ్లో 1.10 లక్షల క్యూసెక్కులు వచ్చి చేరుతున్నాయని, ఇంత వరకు నీటి కేటాయింపులు చేయలేదని, త్వరలో జలాశయం సెంట్రల్ ట్రిబ్యూనల్ కమిటీ నిర్వహించి ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. ప్రస్తుతం 500 క్యూసెక్కుల నీటిని విడుదలచేశామని, రెండు గంటలకు ఒకసారి 100 క్యూసెక్కులు పెంచుతున్నట్లు వారు తెలిపారు. విడుదలచేసిన తాగు, సాగు నీరు ఆంధ్రలో చేరడానికి శనివారం రాత్రి లేక ఆదివారం ఉదయం పడుతుందని వారు తెలిపారు. గత సంతవ్సరం ఇదే సమయానికి హెచ్ఎల్‌సికి 28 టీఎంసీలు నీటిని విడుదల చేశామని, ఈ సంవత్సరం జలాశయంలోకి వచ్చే నీటి పరిమాణాన్ని పట్టి అంచనా వేయబడునని వారు తెలిపారు.

## ఉపాధ్యాయులపై ఆరోపణలు ఆపాలి



మాట్లాడుతున్న దృశ్యం

కణేకల్,జూలై 28,ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల కన్వీనర్‌గా పనిచేస్తున్న లేపాక్షి స్కూల్ ప్రిన్సిపాల్ ప్రసాద్‌పై కొంత మంది చేసిన ఆరోపణలు అసత్యమని ఎస్సీ,ఎస్టీ స్టూడెంట్ యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ ప్రసిడెంట్ కుమార్ స్పష్టం చేశారు. కణేకల్లుకు విచ్చేసిన ఆయన మాట్లాడుతూ లేపాక్షి స్కూల్ ప్రిన్సిపాల్ నిజానికి ఆయన స్కూలు పిల్లల అడ్మిషన్ల విషయంలో ఎటువంటి ఆర్థిక ప్రతోభాలకు పాల్పడలేదని, నీతి, నిజాయతీ గల వ్యక్తిపై బురద చల్లడం ఇకనైనా మానుకోవాలి. లేదంటే విద్యార్థులగా ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆయన కోసం ఎంతవరకైనా పోరాడతామని ఆల్ ఇండియా ఎస్సీ,ఎస్టీ స్టూడెంట్ ఫ్రంట్ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు సతీష్ కుమార్,రామాంజనేయులు, విష్ణు,దాస్,బీసీ సంఘాల నాయకులు నాగేంద్ర,ఆశోక్,నాగార్జున పాల్గొన్నారు.

## రైతుల ఫిర్యాదు...అధికారుల విచారణ



విచారణ చేస్తున్న ఆర్.ఐ.రామాంజనేయులు

డి.హిరేహాళ్ జులై 28 ప్రభాతవార్త

డి.హిరేహాళ్ మండలం జాజరకల్లు గ్రామ రైతులు త్రిమూర్తి ఇంజనీరింగ్ వర్క్స్, కన్‌స్ట్రక్షన్ వారు నిర్వహిస్తున్న రోడ్ మెటీరియల్ క్వారీపై స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అందుకు స్పందించిన జిల్లా కలెక్టర్ డి.హిరేహాళ్ తహశిల్దారుకు సూచనలిస్తూ ఈ సమస్యపై సమగ్ర విచారణ చేపట్టాలని ఆదేశాలు జారీచేశారు. కలెక్టర్ గారి ఆదేశాల మేరకు తహశిల్దారు ఈశ్వర్‌రెడ్డి ఆర్.ఐ.రామాంజనేయులు, ఆ గ్రామ వి.ఆర్.ఓ.జైపాల్ ను శుక్రవారం విచారణకు పంపారు. జాజరకల్లు పొలం సర్వే నెంబర్లు 40, 46, 47, 59లో రైతుల పొలాలు ఉండగా సర్వే నెంబరు 42లో క్వారీ ఉందని అది మా పొలాలకు 100 నుండి 200ల మీటర్ల దూరంలో ఉందని రైతులు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ క్వారీ యాజమాన్యం బోరు బ్లాస్ట్ చేస్తుండడంవల్ల వ్యవసాయ బోర్లల్లో భూగర్భ జలాలు ఇంకి విద్యుత్తు మోటార్లు పూడిపోతున్నాయని దీంతో పంట పొలాలకు సాగునీరందక ఎండుతున్నాయని తెలిపారు. అంతే కాకుండా సాగు చేసిన పంటలపై బ్లాస్టింగ్ దుమ్ము పడుతోందని, గ్రామంలోని ఇళ్ళు బీటలు వారుతున్నాయని దీంతో తాము నష్టపోతున్నామని బ్లాస్టింగ్ సామర్త్యాన్ని తగ్గించాలని శామల, గంగన్న, కె.రవికుమార్, సి.అనంతరాజు, పి.మేఘనాథ్, వెంకటేష్ ఫిర్యాదులో తెలిపారు. ఆ ఫిర్యాదులో ఉన్న అంశాల మేరకు ఆర్.ఐ. రైతులను విచారించి రైతులకు జరుగుతున్న నష్టం తదితర అంశాలను సమగ్రంగా విచారించారు. విచారణ అనంతరం ఆర్.ఐ. తాను విచారించిన అంశాలపై నివేదికలు తయారుచేసి తమ ఉన్నతాధికారులకు పంపుతానని తెలిపారు.

## సబ్‌స్టేషన్ వద్ద విద్యుత్ ఉద్యోగుల నిరసన

లేపాక్షి, జూలై 28 ప్రభాతవార్త



నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

విద్యుత్ ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రమైన లేపాక్షి సబ్‌స్టేషన్ వద్ద విద్యుత్ కార్మికులు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ విద్యుత్‌శాఖలో పనిచేస్తున్న ఉదో యగులను ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పరిగణలోకి తీసుకోవాలన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను శాశ్వత ప్రాతిపదికన తీసుకోవాలన్నారు. ఔట్‌సోర్సింగ్‌లో పనిచేస్తున్న ఉద్యోగులను కూడా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. జెఎల్ఎం గ్రేడ్-2లను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. గ్రేడ్-2 కారుణ్య నియామకాలు కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఉద్యోగులకు బకాయి వున్న డిఎలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఏకసభ్య కమీషన్ నివేదికను రద్దు చేయాలని కోరారు. నూతనంగా ఏర్పడిన జిల్లాల్లో అవసరమైన కొత్త ఉద్యోగాలను మంజూరు చేస్తూ కొత్త విధివిధానాలను ఉపసహరించుకోవాలని విద్యుత్‌శాఖ ఉద్యోగులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి మండల విద్యుత్‌శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత



మొక్క నాటుతున్న తహశీల్దార్

లేపాక్షి, జూలై 28 ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా వుందని తహశీల్దార్ బాబు పేర్కొన్నారు. పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రమైన లేపాక్షి తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతగా ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటి సంక్షించాలన్నారు. పచ్చదనం పెంపొందించిన రోజునే పర్యావరణ పరిరక్షణ జరుగుతుందన్నారు. వర్షాలు సకాలంలో కురుస్తాయని ఆయన తెలియచేశారు. ఈ కార్య క్రమంలో విఆర్ఓలు, విఆర్ఎలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిలో గుడిసెలు తొలగింపు

- తహశీల్దారు కార్యాలయం ముందు పేదలు నిరసన



తహశీల్దారు కార్యాలయం ముందు బైఠాయించిన పేదలు

పెనుకొండ, జులై 28 ప్రభాతవార్త

పెనుకొండ పట్టణంలోని మెడికల్ కళాశాల ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిలో ఇల్లు లేని నిరుపేదలు నాలుగు రోజుల క్రితం వేసుకన్న గుడిసెలను రెవెన్యూ, పోలీస్, మున్సిపల్ అధికారులు శుక్రవారం తెల్లవారుజామున తొలగించారు. విషయం తెలుసుకున్న బాధితులు సిపిఎం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తహశీల్దారు కార్యాలయం వద్దకు చేరుకుని తన ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధన ప్రకారం ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్నామన్నారు. 90 రోజులు గడువు ముగిసినప్పటికీ అధికారుల్లో స్పందనలేదని వారు వాపోయారు. పలుమార్లు సబ్ కలెక్టర్ తహశీల్దారు కార్యాలయానికి చుట్టూ తిరిగి తిరిగి విసిగి పోయామన్నారు. విధి లేని పరిస్థితులో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్నామన్నారు. న్యాయం చేయాల్సిన అధికారులే సౌజన్యంగా గుడిసెలను తొలగించడం దుర్మార్గమన్నారు. సిఐ కరుణాకర్, ఎస్సై రమేష్‌బాబు, ఇతర సిబ్బందితో నిరసనకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. తహశీల్దారు స్వర్ణలత వారం రోజుల్లో అర్హులైన అందరికీ ఇంటి పట్టాలు అందిస్తామన్నారు. ఆ విషయాన్ని మాకు పేపర్‌పై రాసి ఇవ్వండని నిరసన కారులు డిమాండ్ చేశారు. చర్చలు విఫలం కావడంతో తిరిగి పేదలు గుడిసెలు వేసుకునేందుకు ప్రభుత్వ స్థలంలోకి వెళ్లారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పెద్దన్న, హరి, రమేష్, గంగాధర్, వందలాది మంది ఇల్లు లేని నిరుపేదలు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు మెరుగుపరచండి

- కౌన్సిల్ సమావేశంలో సభ్యుల విజ్ఞప్తి



మాట్లాడుతున్న కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి

పెనుకొండ, జులై 28 ప్రభాతవార్త

పట్టణంలో మౌలిక వసతులు మెరుగు పర్చాలని పలువురు కౌన్సిలర్లు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం పెనుకొండ నగర పంచాయితీ అత్యవసర కౌన్సిల్ సమావేశం చైర్మన్ ఉమర్ ఫరూక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలు తీర్మాణాలను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. కౌన్సిలర్ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. నగర పంచాయితీగా మారినప్పటి నుంచి పన్నులు అధికంగా వసూలు చేస్తున్నారన్నారు. అందుకు తగ్గట్టుగా నగర పంచాయితీ పరిధిలో తాగునీరు డ్రైనేజీ వ్యవస్థ వీధి లైట్లు తదితర మౌలిక వసతులు లేవన్నారు. కమిషనర్ వంశీ కృష్ణ భార్గవ్ మాట్లాడుతూ.. మేజర్ పంచాయితీగా ఉన్నప్పుడు చేపట్టిన అభివృద్ధి పనులే ఇప్పటికీ ఉన్నాయని కియా పరిశ్రమ రావడంతో ఇక్కడ జనాభా పెరిగిందన్నారు. అందుకు తగ్గట్టుగా వస్తువులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మేజర్ పంచాయితీగా ఉన్నప్పుడు రూ.16 కోట్లు విద్యుత్ బకాయి ఉందని ప్రతి నెల రూ.5 నుంచి రూ.6 లక్షలు విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నామని ఆయన వివరించారు. ఏడవ వార్డు కౌన్సిలర్ మాట్లాడుతూ.. పట్టణంలో ఎక్కడ చూసినా అక్రమ కట్టడాలు గెలుస్తున్నాయని మురుగు కాలువలపై సైతం తిరుమలలో చేపడుతున్నారని అన్నారు. స్పందించి అక్రమ నిర్మాణాలను తొలగించాలని డిమాండ్ చేశారు. నిర్మాణాలు ఉంటే గుర్తించి తొలగిస్తామనిచైర్మన్ తెలిపారు. ఈ సమావేశంలో వైస్‌చైర్మన్ సునీల్‌కుమార్, కౌన్సిలర్లు రఘునాథరెడ్డి, మహ్మద్ తయూబ్, సద్దాం, గిరి, రామాంజినేయులు, శేషాద్రి, కోఆప్షన్ సభ్యులు వెంకట్రామిరెడ్డి, న్యామత్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్లను విరివిగా పెంచండి

గుడిబండ, జులై 28 ప్రభాతవార్త



మొక్కలను నాటుతున్న దృశ్యం

గుడిబండ మండల పరిధిలోని చిగతుర్పి, జంబులబండ, తాళ్లకెర గ్రామాలలో చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ క్రమంలో ఎంపిడిఓ రామా రావు మాట్లా డుతూ.. కొండల్లో, ప్రభుత్వ భూముల్లో విత్తనాలు చల్లడం, మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణాన్ని అందించటానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు రంగస్వామి, ఎపిఓ భార్గవి, ఎపిడి అసిస్టెంట్ రామ్మోహన్, టెక్నికల్ అసిస్టెంట్లు మారేగౌడ్, కాచికుంట వెంకటేష్; రామకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్లు మంజునాథ్, సురేష్, మహేష్ ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## సామాన్యప్రజలకు ఒక న్యాయమా..?



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న తేదేపా నాయకులు

మడకశిర టౌన్, జులై 28 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గంలో అధికార పార్టీ నాయకులు చేస్తున్న ఇసుక అక్రమ రవాణాను ఆపకపోతే మడకశిర నియోజకవర్గ ప్రజలతో కలిసి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు, ఎక్సైజ్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని తెలుగుదేశం పార్టీ నాయకులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు భక్తర్, మడకశిర పట్టణ కన్వీనర్ మనోహర్, మడకశిర మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, జిల్లా వాల్మీకి సాధికార ఉపాధ్యక్షులు నరసింహప్ప, జిల్లా బిసి సెల్ కార్యనిర్వాహక కార్యదర ఇశ టిడి పల్లి గిరి, మడకశిర మండల ప్రధాన కార్యదర్శి కోట్ల రంగేగౌడ్, రైతు సంఘం నాయకులు నర్సే గౌడ్, ఐటిడిపి తాలూకా అధ్యక్షులు కాంత రాజు, యూనిట్ ఇన్‌చార్జ్ నాగభూషణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మధూడిలో పొలం బడి



పొలంబడి కార్యక్రమంలో ఏఓ శేఖర్ నాయక్

అగళి, జులై 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని మధూడి గ్రామంలో వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. రైతులకు కె-6 వేరుశనగ ఉపయోగాలను వివరించడంతోపాటు విత్తన శుద్ధి చేస్తే రైతులకు ఎలాంటి లాభాలు వస్తాయో వివరించడంతోపాటు మిత్రు, శత్రు పురుగుల గురించి వివరించారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను గడించే విధంగా రైతులు తయారు కావాలని అందుకు మెలుకువలను ఏఓ రైతులకు తెలియజేశారు.

## కోలాహలంగా పెద సరిగెత్తు, పానకాలు

-విద్యుత్ దీపాలంకరణలో కొత్తశోభను సంతరించుకున్న మసీదులు

-తులాభారాలిచ్చి మొక్కులు తీర్చుకొన్న వేలాది మంది భక్తులు



పానకాలు సమర్పించడానికి వచ్చిన భక్తులతో పీర్ల చావిడివద్ద సందడి

ఉరవకొండ, జూలై 28 ప్రభాతవార్త

హిందూ, ముస్లింలు సమైఖ్యంగా జరుపుకొనే, మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే మొహర్రం వేడుకల్లో భాగంగా పెద్దసరిగెత్తు, పానకాల కార్యక్రమాలు శుక్రవారం ఉరవకొండ మండల వ్యాప్తంగా కోలాహలంగా జరిగాయి. ఉరవకొండ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని పీర్ల మసీదులను విద్యుత్ దీపాలతో శోభాయమానంగా తీర్చిదిద్దగా భక్తులు దేవుళ్ళను దర్శించుకొని చదివింపులు నిర్వహించారు. పట్టణంలోని 4వ వార్డు ఉప్పరగేరిలో ప్రసిద్ధి చెందిన పెద్ద లాలుస్వామి మసీదులో పెద్ద లాలూస్వామి, గాంధీచౌక్ ప్రాంతంలోని మసీదుల్లో వన్నూరుస్వామి, గురికాల స్వామి, కోట తదితర ప్రాంతాల్లో చేపదేవుడు, గాంధీ బజార్ ప్రాంతంలోని పెనుగొండ్లప్ప తదితర పీర్ల దేవుళ్ల మసీదులకు వందలాదిగా భక్తులు డప్పు వాయిద్యాల నడుమ ఊరేగింపుగా వచ్చి పానకాలు సమర్పించి చక్కెర, బెల్లం తులాభారాలిచ్చి, చదివింపులు నిర్వహించి మొక్కులు తీర్చుకొన్నారు. శనివారం తెల్లవారుజామున పీర్ల చావిళ్ల ముందు వేసిన అగ్నిగుండాల్లో పీర్ల ప్రవేశం జరుగనుంది. సాయంత్రం పీర్లను ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు చివరి దర్శనం కల్పించిన అనంతరం సాయంత్రం జలధి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా గుంతకల్లు వి.హరినాథ్, బి.శేఖర్, ఎస్ఐ టి.పి.వెంకటస్వామి సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తున్నారు.

## రాకెట్ల తండాలో డెంగ్యూ అవగాహన ర్యాలీ



డెంగ్యూ అవగాహన ర్యాలీ

ఉరవకొండ జూలై 28 ప్రభాతవార్త

మండల పరిధిలోని రాకెట్ల తండా గ్రామంలో శుక్రవారం రాకెట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో డెంగ్యూ నివారణ మాసోత్సవాల్లో భాగంగా అవగాహన ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్‌నాయక్, సీహెచ్ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ షఫీ మాట్లాడుతూ దోమ కాటువల్ల వచ్చే జ్వరాల గురించి అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. పగటి పూట కుట్టే దోమలవల్లే డెంగ్యూ జ్వరం వస్తుందని దోమలు పుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మావతి, హెల్త్ అసిస్టెంట్ ముకుందర్, సీఓ భగవాన్‌దాస్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్నాటక మద్యం స్వాధీనం

ఉరవకొండ, జూలై 28 ప్రభాతవార్త



పట్టుబడిన కర్నాటక మద్యం చూపుతున్న పోలీసులు

కర్నాటకకు చెందిన ఆర్టీసీ బస్సులో అక్రమంగా తరలిస్తున్న 720 కర్నాటక హైవార్డ్స్ ఛీర్స్ విస్కీ 90 ఎంఎల్ మద్యం టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని సెబ్ ఉరవకొండ ఇన్‌స్పెక్టర్ బి.మారుతీరావు తెలిపారు. కచ్చితమైన సమాచారంతో గురువారం రాత్రి సర్కిల్‌లోని విడపనకల్లు చెక్‌పోస్టువద్ద వాహన తనిఖీలు చేపట్టగా బళ్లారి నుండి తిరుపతికి వెళుతున్న కర్నాటక ఆర్టీసీ బస్సులో బుట్టలో పెట్టుకొని తరలిస్తున్న మద్యం టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని కూడేరు మండలం ఉదిరిపికొండకు చెందిన ఎరికల వీరేష్‌ను అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ ఎ.రమణారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ యం.హేమంత్‌కుమార్, కానిస్టేబుళ్లు ఎ.కామాక్షి, యం.శివయ్య, సి.వాసు, ఎ.జాన్‌పాల్, విశ్వనాథ్ పాల్గొన్నారు.

## దోమల నివారణతోనే డెంగ్యూ నిర్మూలన

ఉరవకొండ, జూలై 28 ప్రభాతవార్త



డెంగ్యూ అవగాహన ర్యాలీ దృశ్యం

దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవడం ద్వారానే డెంగ్యూను నిర్మూలించవచ్చని ఎంపీడీఓ కె.వరలక్ష్మి, ఎంపీపీ చందా చంద్రమ్మ, మేజర్ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత, పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ అన్నారు. డెంగ్యూ నివారణ మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉరవకొండ పట్టణంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ జరుగగా వారు పాల్గొన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి ప్రారంభమైన ర్యాలీ క్లాక్‌టవర్ కూడలి వరకు కొనసాగింది.

## జూనియర్ కళాశాలల బంద్ విజయవంతం

ఉరవకొండ, జూలై 28 ప్రభాతవార్త



బాలికల జూనియర్ కళాశాల వద్ద ఏబీవీపీ ఆందోళన దృశ్యం

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్‌తో ఏబీవీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన జూనియర్ కళాశాలల బంద్ శుక్రవారం ఉరవకొండలో విజయవంతమైంది. విద్యార్థి పరిషత్ కార్యకర్తలు కళాశాలలను బంద్ చేయించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహేష్‌కుమార్ మాట్లాడుతూ బ్రాండ్ పేరుతో విద్యా వ్యాపారం చేస్తున్న చైతన్య, నారాయణ తదితర కళాశాలలపై కఠిన చర్యలు తీసుకొని ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి నీట్, ఎంసెట్, ఐటీలో కోచింగ్‌లను అనుభవం కల్గిన అధ్యాపకులతో ఇప్పించాలి. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు అందించి, మధ్యాన్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ నగర కార్యదర్శి నిఖిల్‌తేజ్, నాయకులు జమీర్‌బాషా, సుదర్శన్, నిక్షయ్, భానుప్రకాష్, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు దస్తగిరి వన్నూరుస్వామి జల్ది

కనగానపల్లి, జులై 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని దస్తగిరి, వన్నూరుస్వాముల నేడు శనివారం జల్ది కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం దస్తగిరి, వన్నూరు స్వాములకు వివిధ పుష్పాలతో ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు స్వామి వారికి చక్కెర చదివింపులు చేసి ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.



ముస్తాబైన దస్తగిరి స్వామి పీర్లు

# విదేశీ విద్యుకు తూట్లు పొడిచిన జగన్ - ఎస్సీ, ఎస్టీలకు దగా

## - టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామాంజులు నాయుడు

ఓబుళదేవరచెరువు, జూలై 28, ప్రభాతవార్త : విద్యార్థులపై జగన్‌కు చిత్తశుద్ధి లేదని విదేశీ విద్యా దీవెన పథకానికి తూట్లు పొడిచి విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నాడని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామాంజులు నాయుడు ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో విదేశీ విద్యా దీవెన పథకం అమలు తీరు అంతా మిథ్యగా మారిందన్నారు. కేవలం అనర్హులు, వైకాపాకు సంబంధించిన నాయకుల పిల్లలకు మాత్రమే విదేశీ విద్యా పథకం కింద నిధులు మంజూరు చేసి అర్హులకు మొండి చేయి చూపారని మండి పడ్డారు. కఠినతరమైన నిబంధనలతో లబ్ధిదారుల సంఖ్యత తగ్గించడమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. ప్రతిభావంతులైన విద్యార్థులు విదేశాల్లో ఉన్నత చదువులు చదవాలనుకునే వారి కళలు వైసిపి ప్రభుత్వం కల్లలు గానే మిగిల్చిందన్నారు. గతంలో చంద్రబాబు ఇచ్చింది గోరంత తాము ఇవ్వబో యేది కొండంత అంటూ గత ఎన్నికల సమయంలో జగన్ చెప్పిన మాటలు నీటి మూటలయ్యాయని యద్దేవా చేశారు. గత టిడిపి హయాంలో విదేశాల్లో ఏ యూనివర్సిటీలో సీట్లు తెచ్చుకున్నా విదేశీ విద్యను అమలు విద్యార్థులకు బాసటగా నిలిచిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అంతే కాకుండా ఈ సారి ఎస్సీల లబ్ధిదారుల సంఖ్యను గణనీయంగా తగ్గించారన్నారు. గత ఏడాది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 28 విదేశీ విద్య ద్వారా లబ్ధిపొందగా ఈ ఏడాది ఐదుగురు మాత్రమే అర్హత సాదించారంటే ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల పట్ల ఈ ప్రభుత్వానికి ఏ మేరకు చిత్తశుద్ధి ఉందో స్పష్టమవుతోందన్నారు. విద్యార్థుల పట్ల జగన్ తీరును నిరసిస్తూ ఎస్సీ, ఎస్టీ వర్గాలు మండిపడుతున్నాయన్నారు.



రామాంజులు నాయుడు

# జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ

## - ప్రజలకు ఆరోగ్య సూత్రాలు, పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన

నల్లచెరువు, జూలై 28, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చుట్టు ప్రక్కల గ్రామాలలో ప్రతి రోజు ఎప్పటికప్పుడు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్వి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నల్లచెరువు పిహెచ్‌సి తనిఖీలో భాగంగా చిన్నయల్లంపల్లిలో జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్వి కృష్ణారెడ్డి పర్యటించారు. గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి ఇంటి బయట పడవేసిన, వాడిన డబ్బాలు, నీరు నిల్వ ఉన్న పాత్రలు, తొట్టి లను పరిశీలించారు. అనంతరం మలేరియా మరియు, డెంగ్యూపై అవగా హన ర్యాలీలో పాల్గొని డెంగ్యూ, మలేరియాపై అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ ఫ్రైడే డ్రైడే కార్యక్రమం ద్వారా ప్రతి శుక్ర వారం ఇంటిలో పాత్రల్లో గల నీటిని పారవేసి ఒక గంట పాటు ఆరబెట్టి తిరిగి నీటిని నింపుకోవాలని తెలియజేశారు. ఇంటి పరసరాలలో టెంకాయ చిప్పలు, పాత టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,పరిసరాలు ఎపూ ్పడూ పొడిగా ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం ఇంటిలో వేపాకు పొంగ వేసుకోవాలని, దోమ తెరలు తప్పని సరిగా ఉపయోగించా లని తెలియజేశారు. వైద్య సిబ్బంది ప్రజలకు సలహాలు, సూచనలు ఇస్తూ ఎటువంటి అజాగ్రత్త పాటించ వద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యా ధికారి డాక్టర్ ఐనుద్దీన్, సిహెచ్ఓ రామ చంద్రారెడ్డి, సూపర్‌వైజర్ సుధాకర్, మలేరియా సిబ్బంది రామానుజులు, భాషా, ఏఎంఓ లక్ష్మీ నాయక్, ఏఎన్‌యం షరీఫా, హెల్త్ అసిస్టెంట్ నారాయణ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



నీరు నిలువ ఉన్న చోటు బ్లీచింగ్ చల్లుతున్న వైద్య అధికారులు

# సహజ వనరుల పరిరక్షణ అందరి బాధ్యత

## - తహశీల్దార్ రామనాథరెడ్డి

ఓబుళదేవరచెరువు, జూలై 28, ప్రభాతవార్త : వాతావరణ మార్పులు సవాళ్లు, సహజ వనరుల పరిరక్షణ అందరి బాధ్యత అని తహశీల్దార్ రామనాథరెడ్డి అన్నారు. ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భం గా శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. సమస్త జీవరాశులు మనుగడకు మొక్కలు ప్రాణాధారం అన్నారు. ప్రకృతి మరియు దాని పరిరక్షణకు సంబంధించి ప్రపంచం చాలా సమస్యలను ఎదురొ ్కంటోందన్నారు. వాతావరణ మార్పులు, పట్టణీకరణ, కాలుష్యం, అటవీ నిర్మూలన వల్ల రోజురోజుకు భూతపం పెరిగి పోతందన్నారు. సహజ వనరులను రక్షిస్తేనే జీవ మనుగడ సాధ్యం అన్నారు. ఇందు కోసం ప్రతి ఒక్కరూ మొక్కల నాటు సంరక్షించాలని పిలుపు నిచ్చారు. అదే విధంగా ఇంచార్జ్ ఎంపిడిఓ కొండన్న ఆదేశాలతో అన్ని సచివాలయ కేంద్రాల్లో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ రెడ్డిశేఖర్, రీ సర్వే డీటి జాకీర్, విఆర్ఓ, విఆర్ఏలు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న తహశీల్దార్

# రేపు టి కుంట్లపల్లిలో జలధి మహోత్సవం

ఓబుళదేవరచెరువు, జూలై 28, ప్రభాతవార్త : మండల పరిధిలోని తుమ్మల కుంట్లపల్లిలో రేపు (ఆదివారం) జలధి మహోత్సవం నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మోహరం వేడుకల్లో భాగంగా శుక్రవాం రంగురంగుల పుష్పాలుతో అలకంరించిన పీర్లను గ్రామస్తులు, ముజావర్ల ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి దర్శనం భాగ్యం కల్పించారు.



గ్రామంలో ఊరేగుతున్న పీర్లు

# పేయి దూడల గర్భంతో ఉన్న చూడి పశువుల ప్రదర్శన



పశువులను ప్రదర్శిస్తున్న దృశ్యం

అమడగూరు, జూలై 28 ప్రభాతవార్త

మండలంలోని తనికంటి వారి పల్లి తిమ్మిరికుంట పల్లిలో శుక్ర వారం పేయి దూడల గర్భవంతో వున్న చూడి పశువుల ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. 90 శాతం ఖచ్చితత్వంతో పేయి దూడల పుట్టుకను ఉద్దేశించి లింగ నిర్ధారణ వీర్యంతో కృత్రిమ గర్భదారణ చేయు పథకంలో 45 పశువులకు ఇంజక్షన్లు వేయగా 23 పశువులు కట్టు నిలవడం జరిగిందని పశువైద్యా ధికారులు తెలిపారు. 1350 రూపాయల విలువగల రెండు సూదులను 850 సబ్సిడీ పోను 500 రూపాయలకు ప్రభుత్వం సరఫరా చేయడం సం తోషంగా వుందని రైతులు అంజనప్ప, నాగరాజు, రఘునాథరెడ్డి, ఆదినా రాయణ, తదితర రైతులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా జిల్లా పశుగ ణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణ అధికారి, డాక్టర్ సుధాకర్ మాట్లాడు తూ భవిష్యత్తులో ఈ లింగ నిర్ధారిత వీర్యము అత్యధిక ప్రాచుర్యం పొందు తుందని, గ్రామంలో అత్యధిక పాడి కొరకు పేయి దూడలు మాత్రమే పొందే ఆధునికత సాంకేతిక విప్లవంగా ఈ పథకం మారగలదని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చూడు చిలిచిన పశువులకు మినరల్ మిక్చర్ సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం.కేశవయ్య, డాక్టర్ వినోద్, డాక్టర్ హరినాథ్‌రెడ్డి, తారకశంక్‌నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు వెరిఫికేషన్‌ను పరిశీలించిన తహశీల్దార్

అమడగూరు, జూలై 28 ప్రభాతవార్త

మండలంలోని మహమ్మదాబాద్ కస ్ర ముద్రం గ్రామ పంచాయతీ ల్లోని పత్రువాండ్లపల్లి, చెర్లోపల్లి గ్రామాల్లో ఓటరు నమోదుపై శుక్రవారం స్థానిక తహశీల్దార్ వెంకటరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ఓటరు నమోదు చేసుకునే వారు ఆధార్ జెరాక్స్, రెండు ఫోటోలు, సర్టిఫికెట్ జతపరిచి రెవెన్యూ సిబ్బందికి అందచేయాలన్నారు. ఆయా గ్రామాల్లో మృతి చెందిన వారిని తొలగించి వారి కుటుంబసభ్యులతో సంతకాలు చేయించు కోవాలని సూచించారు. రెవెన్యూ సిబ్బంది ప్రతి ఇంటికి తిరుగుతూ సర్వే నిర్వహించాలన్నారు. మండల వ్యాప్తంగా పోలింగ్ బూతుల్లో బిఎల్ఒలు సమగ్ర సర్వే నిర్వహించాలన్నారు. రెవెన్యూ సిబ్బంది చేపట్టిన ఓటర్ సర్వేపై అధికారుల ఆదేశాల మేరకు ఈ సర్వేలు నిర్వహిస్తున్నామని మండల వ్యా ప్తంగా నెల రోజుల పాటు ఈ సర్వేలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ఈశ్వరయ్య, సచివాలయం సిబ్బంది, బిఎల్ఒలు, విఆర్ఒలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఓటరు జాబితాపై ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న తహశీల్దార్ వెంకటరెడ్డి

# వైసిపి తీర్థం పుచ్చుకున్న 100 కుటుంబాలు

ఓబుళదేవరచెరువు, జూలై 28, ప్రభాతవార్త : మండలంలోని ఇనగళూరు పంచాయితీ పరిధిలోని గాజుకుంటపల్లి, ఇనగ ళూరు గ్రామాల్లోని పలు పార్టీల కు చెందిన 100 కుటుంబాలు వైసిపి తీర్థం పుచ్చుకున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ వర్గాలు ఒక ప్రకటనలో తెలియచేశారు. కన్వీ నర్ రాజునాయుడు, మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ శ్రీనివాసరెడ్డి, అగ్రి అడ్వజార్ లక్ష్మిరెడ్డి, మండల పరిశీలకులు భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ బాబా ఫక్ర ద్దీన్, నాయకులు భాస్కర్‌రెడ్డి, వెంకటరెడ్డి, శ్రీనివాసులు తదితర నాయకులు ఆధ్వర్యంలో పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి సమక్షంలో పార్టీలోకి చేరారు. పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలు వేసి సాధరంగా ఆహ్వానించారు.



పార్టీలోకి చేరిన వారితో ఎమ్మెల్యే, నాయకులు

# నేడు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

## - కార్యక్రమాన్ని విజయవంతం చేయండి - ఎంపిపి రమణారెడ్డి

నల్లచెరువు, జూలై 28, ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా గ్రామ సచివాలయం -2 పరిధిలో శనివారం ఉదయం నిర్వహించు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిపి రమణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమం కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి ఆద్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, కావున మండల అధికారులు, జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, కోఆప్షన్ సభ్యులు, సర్పంచ్‌లు, జేసీఎస్ ఇన్‌చార్జ్‌లు, వివిధ శాఖల చైర్మెన్‌లు, డైరెక్టర్‌లు, మాజీ ప్రజాప్రతి నిధులు, వైసిపి నాయకులు, , వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవల సిందిగా ఎంపిపి రమణారెడ్డి తెలిపారు.



ఎంపిపి రమణారెడ్డి

# చెరువుకట్టపై ముళ్లపొదల తొలగింపు

అమడగూరు, జూలై 28 ప్రభాతవార్త

మండలంలోని కొత్తపల్లి బొబ్బిలికోట గ్రామంలో చెరువుకట్టపై వున్న ముళ్లకంపలను జెసిబి ద్వారా స్థానిక సచివాలయం సిబ్బంది తొలగించారు. గ్రామస్తులు వాహనాల రాకపోకలకు ఇబ్బందులు పడుతుండడంతో గ్రామస్తుల ఫిర్యాదు మేరకు సచివాలయం సిబ్బంది మండల బూత్ కన్వీనర్ జెసిబి నరసింహారెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామం చుట్టూ ఏపుగా పెరిగిన ముళ్లపొదలను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార ్యక్రమంలో సర్పంచు షబ్బీర్, ఎంపిటిసి పెద్దప్పయ్య, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



జెసిబితో ముళ్లపొదలు తొలగిస్తున్న దృశ్యం

# పర్యావరణ పరిరక్షణ మన అందరి భాధ్యత

## - ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలి



మొక్కలు నాటుతున్న మండల అధికారులు

నంబులపూలకుంట, జూలై 28, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మాలపల్లి మెట్ట వద్ద ఉండ బోటికొండ వద్ద త్వరలో ప్రారంభమవుతున్న శ్రీ వైకుంఠ నారాయణస్వామి దేవాలయం పరిసర ప్రాంతాలలో పర్యావరణంను రక్షించవలసిన భాద్యత మనందరిపై ఉందంటూ మండ అధికారులు తహసిల్దార్ నరేంద్రకుమార్, ఎంపిడిఓ ఆదినారాయణ, యంపిఓ లోకేశ్వర్‌రెడ్డిలు శుక్రవారం ఆయురే ్వదిక్ మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్క నాటితే పర్యవరణాన్ని కాపాడుకోవచ్చున్నారు. ప్రకృతిని ప్రేమించండి పర్యావరణాన్ని రక్షించండి 100రెట్లు తిరిగి వస్తుందన్నారు. అన్నిటికంటే పర్యావరణాన్ని కాపాడి మన భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.

# ఆస్ట్రో కెమిస్ట్రీ రీసెర్చ్‌లో డాక్టరేట్ సాధించిన పల్లా త్రిపాఠి

నంబులపూలకుంట, జూలై 28, ప్రభాతవార్త:

మండల పరిధిలోని తూర్పునడింపల్లి గ్రామానికి చెందిన పల్లా త్రిపాఠి పిహెచ్‌డి సాధించడం జరిగింది. ఈయన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ తిరుపతి(ఐఐఎస్ఈఆర్ తిరుపతి)లో కెమిస్ట్రీ విభాగంలో పిహెచ్‌డి, డిగ్రీని (డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ) 18.07.2023లో ఐఐఎస్ఈఆర్ తిరుపతి డైరెక్టర్ ప్రొఫెసర్ శాంతాను భట్టాచార్య చేతుల మీదుగా డాక్టరేట్‌ను పొందినట్లు పల్లా త్రిపాఠి తెలిపారు. త్రిపాఠికి తల్లి సావిత్రి, తండ్రి కీర్తిశేషులు వెంకటరమణ ఆశీస్సులతో ఆస్ట్రో కెమిస్ట్రీ రీసెర్చ్‌లో డాక్టరేట్‌ను సాధించినట్లు తెలిపారు.

# ప్రకృతి పరిరక్షణే మానవధ్యేయం

పెద్దపప్పూరు, జూలై 28 ప్రభాతవార్త

ప్రకృతి పరిరక్షణే మానవధ్యేయమని శ్రీసాయిరాం ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ మదన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ప్రకృతి పరి రక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నపప్పూరులోని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్య క్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ భూసమతు ల్యతలను కాపాడాలంటే చెట్లు అనేవి ఒక ఆయుధం అని, చెట్లు లేకపోతే మానవ మనుగడ కష్టమన్నారు. అలాగే చొట్ల యొక్క ప్రాముఖ్యాన్ని విద్యారు లకు వివరించారు. అనంతరం విద్యార్థుల చేత ప్రదర్శించబడిన చెట్ల ఏకపాత్రాభినయం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మల్లీశ్వరి, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు రామాంజినేయులు, కంబగిరిస్వామి, పిడి భాస ్కర్, ఉపాధ్యాయులు అనంతయ్య, బాలాజీ, హుసేన్‌పీరా, మహమ్మద్‌బాషా, కల్పన, గురులక్ష్మి, చంద్రకళ, శ్యామల, బ్రహ్మేశ్వరి, నూర్బీ, షాబిరాబి, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న దృశ్యం

# నివాళులు అర్పించిన పలువురు నేతలు

యల్లనూరు, జూలై 28 ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన సీనియర్ టిడిపి నాయకులు యల్లనూరు యూనిట్ ఇన్‌చార్జ్ దొడ్లో పవన్‌కుమార్ తండ్రి దొడ్లో ఆంజనేయులు గురువారం రాత్రి అనారోగ్యం తో మృతి చెందారు. విషయం తెలు సుకున్న పలువురు టిడిపి నేతలు శుక్ర వారం గ్రామానికి వచ్చి దొడ్లో ఆంజనేయులు భౌతికకాయాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పిం చారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, తాడి పత్రి మున్సి పల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి, శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వాసాపురం బాబు, కల్లూరు మల్లికార్జుననాయుడు, వైసిసి నేత మార్కెట్‌యార్డుమాజీ చైర్మన్ భోగాతి నారాయణరెడ్డితో పాటు పలువురు టిడిపి నేతలు వున్నారు.



భౌతికదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

# రాయలచెరువులో భారీ చోరీ

## - బంగారు దుకాణంలో 15 తులాల బంగారం, 2.990 కిలో వెండి అపహరణ

యాడికి, జూలై 28 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలోని నగరూరు రోడ్డు కూడలి సమీపంలోని విశ్వరూపం ఆచారికి సంబంధించిన బంగారు షాపులో గురువారం రాత్రి భారీ చోరీ జరిగిందని బాధితుడు తెలిపారు. శుక్రవారం బాధితుడు విశ్వరూపం ఆచారి కుమారుడు జన్మదినం పురస్కరించుకుని తన స్వగ్రామం నంద్యాల జిల్లా సంద్రపల్లి గ్రామానికి గత రాత్రి 10.30గంటలకు కుటుంబసభ్యులతో కలిసి బయలుదేరి వెళ్లారు. యదా ప్రకారం శుక్రవారం ఉదయాన్నే రాయలచెరువుకు వచ్చి షాపు తాళాలు తీసేందుకు సిద్ధమైన విశ్వరూపం ఆచారి తాళం పగలగొట్టి వుండడంతో నిచ్చేష్టుడయ్యాడు. వెంటనే లోనికి వెళ్లి పరిశీలించగా బలమైన బీరువాను తొలిచి అందులో వున్న బండారు ఆభరణాలను దొంగలు ఎత్తుకెళ్లినట్లు రూడీ చేసుకున్నాడు. నగలతో పాటు సిసి కెమెరాలు కూడా దొంగలు పట్టుకెళ్లినట్లు ఆచారి తెలుసుకున్నాడు. సమాచారాన్ని వెంటనే పోలీసులకు చేరవేయడంతో ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తన సిబ్బందితో హుటావుటిన తరలివచ్చారు. సమాచారం ఉన్నతాధికారులకు తెలియపరిచారు. డిఎస్‌పి గంగయ్య, సిఐ శంకర్‌రెడ్డిలు వచ్చి డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీం సిబ్బంది రప్పించి దొంగల ఆనవాళ్లను వారి వేలిముద్రలను సేకరించే ప్రయత్నం చేశారు. విశ్వరూపం ఆచారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.



విశ్వరూపం ఆచారిని విచారిస్తున్న డిఎస్‌పి గంగయ్య, ఎస్ఐ

# వైకాపా నాయకున్ని పరామర్శించిన ఫయాజ్‌బాషా

యాడికి, జూలై 28 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలోని వైకాపా నాయకుడు పరిమి చిన్నవెంకటనాయుడు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న వైసిపి తాడిపత్రి సీనియర్ నాయకులు ఫయాజ్ బాష శుక్రవారం ఆయనను పరామర్శించారు. పూర్తి స్థాయి ఆరోగ్యంతో కోలుకుని త్వరలోనే తమతో పాటు కలిసిమెలిసి పార్టీ కార ్యక్రమాల్లో పాల్గొంటారని ఆయన ఆశాభావం వ్యక ్తం చేశా రు. ఈ కార్య క్రమంలో తూట్రాళ్లపల్లి సర్పంచు సంజీవరాయుడు, రామ సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.



వైకాపా నాయకున్ని పరామర్శిస్తున్న ఫయాజ్‌బాషా

# నీటి దుర్వాసనతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు

నల్లచెరువు, జూలై 28, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ సమీపంలో వృధా నీరు నిలువ ఉండి చెరువును తలపిస్తోంది. నల్లచెరువుకు చెందిన ఒక మిల్లు వ్యాపారవేత్త తన సంపాదన కోసం ప్రజలకు ఇబ ్బందులకు గురిచేస్తున్నాడు. వేపకాయలు ఎగుమతులు, దిగుమతులతో తమ మిల్లు నుండి శుద్ధి చేసిన నీటిని ప్రజలు నిత్యం తిరిగే రహదారికి మళ్ళించి ఏమాత్రం పట్టించుకోకుండా నాకేంటి అన్నట్లు వ్యవహరిస్తున్నారు. మిల్లు నుండి వచ్చిన నీరును ప్రజలు సంచరించే రహదారిపై వదిలేయడం వల్ల నీరు నిలువ ఉండి నిత్యం దుర్వాసనతో ప్రజలు ముక్కులు మూసుకొని నానా ఇబ్బందులు పడుతుంటే ఆ మిల్లు యజమాని మాత్రం తన వ్యాపారాన్ని ధీమాగా కొనసాగించుకుం టున్నారు. ఇదే దారిలో మండల అధికారులు వస్తూ పోతుంటారు అయినా ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. ఈ మురికి నీరు అధికాంగా నిలువ ఉండటం వల్ల అటు పోవు పాదాచారులు, ద్విచక్రవాహనదారులు, పాఠశాలలకు వెళ్ళు విధ్యార్థులు, ముసలివాల్లు జబ్బులు, రోగాల భారిన పడే అవకాశం ఉందని, తక్షణమే ఆ మిల్లు యజమాని పై అధికారులు చర్యలు తీసుకొని రహదారిలో నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.



రోడ్డుపై నిలువ ఉన్న మురికి నీరు



రహదారి వైపు ప్రవహిస్తున్న మురుగునీరు

# దివ్యాంగులకు నిత్యావసరసరుకులు పంపిణీ

తాడిపత్రిఅర్బన్, జూలై 28 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాల లో శుక్రవారం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు నిత్యావసరసరుకులను పంపిణీ చేశారు. ప్రతి నెలా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమంలో భాగంగా పలువురు దివ్యాంగులకు నిత్యావసరసరుకుల కిట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్‌నేషనల్ వైస్‌ప్రెసి డెంట్ మల్లిపుల్ భూమా సూర్యనారాయణ, ఇంటర్‌నేషనల్ వైస్‌ప్రెసిడెంట్ బైసాని వెంకటశేషఫణి, అధ్యక్షులు టంగు టూరు చంద్రశేఖర్, ట్రెజరర్ మలిపెద్ది వెంకటసుబ్బ రత్నమయ్య, ప్రో గ్రాం కో ఆర్డినేటర్ కందూరి సుబ్బరామయ్య, టిసిసి చైర్మన్ బండారు శివకుమార్, విపి మద్దిలేటయ్య, దాతలు, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులకు నిత్యావసరసరుకులు పంపిణీ చేసిన దృశ్యం

# గర్భవతులకు పాలు, బ్రెడ్లు పంపిణీ

తాడిపత్రిఅర్బన్, జూలై 28 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో వున్న గర్భవతులకు శుక్రవారం వాసవిక్లబ్ కెసిజిఎఫ్ ఫ్యామిలీస్ వారి ఆధ్వ ర్యంలో పాలు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వాసుపత్రికి చేరుకుని గర్భవతులు, బాలింతలకు పాలు, బ్రెడ్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు టంగుటూరు చంద్రశేఖర్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ కందూరి సుబ్బరామయ్య, ఫాస్ట్ ప్రెసిడెంట్ భూమా నాగంగిణి, డైరెక్టర్లు అచ్చుతనాగేంద్ర, సంతోష్‌కుమార్, కుల్లూరు కిట్ట, తదితరులు పాల్గొన్నారు.



గర్భవతికి బ్రెడ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

# అర్హులైన ప్రతి ఒక్కరి సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యం

తాడిపత్రిఅర్బన్, జూలై 28 ప్రభాతవార్త

అర్హులైన ప్రతి ఒక్కరి సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 13వవార్డు సుంకులమ్మ పాలెంలో కౌన్సిలర్ రంగనాథ్‌రెడ్డి, 12వవార్డు సిపిఐ కాలనీలో వార్డు ఇన్‌చార్జ్ దూదేకుల బాబయ్య ఆధ్వర్యంలో శుక్రవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా యువనాయకులు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల కష్టాలను తీర్చుటకు సచివాలయాలను ఏర్పాటు చేసి వందకు 95 శాతం పథకాలు అందిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువచేయాలనే ఉద్దేశ్యంతో ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన ్న సురక్ష కార్య క్రమాన్ని ప్రారంభిం చడం జరిగిందన్నారు. ఇందులో 11 రకాలకు సంబంధించి సర్టిఫికెట్లను ఆయా లబ్దిదారులకు అందచేయడం జరుగుతోందన్నారు. వీటిని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అనంతరం పలువురు లబ్దిదా రులకు సర్టిఫికెట్లను అందచేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కన్వీనర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సర్టిఫికెట్లను అందచేస్తున్న హర్షవర్ధన్‌రెడ్డి, తదితరులు

# విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

యాడికి, జూలై 28 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ఆవరణలో ఉద్యోగులు నల్లరిబ్బన్ ధరించి శు క్రవారం విధులకు హాజరయ్యారు. విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఇందులో భాగంగా ఈపిఎఫ్ నుండి జిపిఎఫ్ అమలు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలని, గ్రూప్-2 జెఎల్ఎంలను రెగ్యులర్ చేయాలని, అపరిమిత మెడికల్ పాలసీ వెంటనే అమలు చేయాలని, మృతి చెందిన గ్రేడ్-2 జెఎల్ఎంల కుటుంబాల్లోని వారికి వెంటనే ఉద్యోగం కల్పించాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎఇ రాజారావు, లైన్‌మెన్ మహబూబ్‌బాష, వెంకటనారాయణ, సిబ్బంది అన్సర్‌బాష, రామాంజినేయులు, రంగస్వామి, తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న విద్యుత్ ఉద్యోగులు

# ప్రభుత్వ వైద్యశాల అవరణంలో మొక్కలు నాటిన ఆరోగ్య సిబ్బంది

నల్లచెరువు, జూలై 28, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని ప్రభుత్వ వైద్యశాల అవరణంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆరోగ్య సిబ్బంది శుక్రవారం పచ్చదనంతో పర్యావరణాన్ని కాపాడుకోవాలని మొక్కలు నాటి వాటిని సంరక్షించే కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో తస్లీం బాను, శ్రావణి, మాధురి, సుమలత, సజరీన్ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఎల్‌హెచ్‌పి సిబ్బంది

# నేడు జాతీయ విద్యావిధానం-2020 3వ వార్షిక ఆచరణ

బళ్లారి, జూలై28, ప్రభాతవార్త ; నూతన జాతీయ విద్యావిధానం విద్యార్థుల్లో జ్ఞానం, నైపుణ్యత అభివృద్ధిపరచడంలో దోహదపడుతుందని కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ ఎం.విశ్వనాథం తెలిపారు. శుక్రవారంనాడు జాతీయ విద్యావిధానం-2020 3వ వార్షికోత్సవం ఆచరణకు సంబంధించి నగరంలోని సెంట్రల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పత్రికాగోష్టిలో ఆయన మాట్లాడారు. జాతీయ విద్యావిధానం ద్వారా ఆధునిక విద్యాబుద్ధులు విద్యార్థులకు నేర్పించడం జరుగుతుందని, కళలు, సంస్కృతి, క్రీడలు, పర్సనాలిటీ డెవలప్‌మెంట్, ప్రాక్టికల్స్ ఆధారిత విద్యాభ్యాసం కేంద్రీయ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థులకు ఉత్తమరీతిలో పాఠ్యాంశాల బోధన జరుగుతుందని, ఈ దిశలో సుశిక్షితులైన ఉపాధ్యాయులతో విద్యార్థులకు చక్కటి పాఠ్యాంశాల బోధన జరుగుతున్నదని చెప్పారు. ఎన్ఈపీని కేంద్రీయ విద్యాలయాలతో పాటు జవహార్ నవోదయ విద్యాలయాల్లోనూ అమలుపరుస్తున్నట్లు 21వ శతాబ్దానికి సరిపడా జ్ఞానసముపార్జనను విద్యార్థులకు కల్పించడం జరుగుతున్నదని చెప్పారు. ఈ నేపథ్యంలో బళ్లారిలో జాతీయ శిక్షణ విధానం 3వ వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఈనెల 29వ తేదీన జరుపుతున్నట్లు, ఢిల్లీలోనూ జరిగే కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ 3వ వార్షికోత్సవాన్ని అధీకృతంగా ప్రారంభిస్తారని చెప్పారు. పీఎంకేవీవై-3 కింద విద్యాశాఖ, నైపుణ్యాభివృద్ధి, ఉద్యమశీలతశాఖ ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా దేశవ్యాప్తంగా 228 కేంద్రీయ విద్యాలయాల్లో చదువుమానేసిన యువకుల నైపుణ్యతకు పాఠశాలల వేళల అనంతరం టెక్నికల్ శిక్షణ కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంలో రికార్డుల విభాగం అధికారి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

